కొత్తపల్లి గురించి ఓ పేజీ...

పూర్వం ఒక రాజుగారికి ఉన్న నలుగురు కొడుకులూ అప్రయోజకులయ్యారట. బహుశ: తండ్రిగారి క్రమశిక్షణ మరీ ఎక్కువైపోయిందేమో, వాళ్లకి ఏం చెప్పినా అర్థం కావట్లేదు. తల్లిదండ్రులూ, అమాత్యులూ, గురువులూ ఏం చెప్పాలని నోరు తెరిచినా వాళ్ల చెవులు మూసుకుపోతున్నాయి. తెలివి తేటలకేమీ తక్కువ లేదు. ఉన్నదల్లా అప్రయోజకత్వమే.

చివరికి రాజుగారు విష్ణుశర్మ అనే పండితుడిని రావించి, ఆయన్ని గౌరవించి, తన కొడుకుల్ని చూపించి, "వీళ్లని మీరే ర్చిదిద్దాల"ని వేడుకున్నారు.విష్ణుశర్మగారు 'సరే' అని వాళ్లని వెంటబెట్టుకెళ్ళారు. ఆరు నెలల్లో వాళ్లు నలుగురూ ప్రయోజకులై తిరిగి వచ్చారు!

విష్ణుశర్మ వాళ్లమీద వ్యాకరణ శాస్త్రాలనూ, వేదమంత్రాలనూ, క్షత్రియోచిత యుద్ధ విద్యల్నీ రుద్దలేదు. పుస్తకాలు ముందు పడేసి చదవకపోతే ఊరుకోనని ఉరమలేదు. కథలు చెబుతూ పోయాడు. ఆ కథలే రాజుగారి కొడుకుల్ని ప్రయోజకుల్ని చేశాయి. నీతి చంద్రికగానూ, పంచతంత్రంగానూ పేరొందాయి.

కథలు, ఆటలు, పాటలు వృథాపోవు. వాటిలో పిల్లలకు వాళ్లదైన ఒక ప్రపంచం దొరుకుతుంది. ఆ ప్రపంచంలో స్వేచ్ఛగా రెక్కలార్చుకుంటూ తిరిగి, వాళ్లు ఇతర ప్రాపంచిక విషయాల్ని సునాయాసంగా నేర్చుకుంటారు.

కథలు, ఆట పాటలు సేద రుస్తాయి. సేద రిన మనసులు ఊరట చెంది, మంచి మనుషుల్ని తయారు చేస్తాయి. సమాజంలో శాస్త్ర విషయాల్ని లోతుగా నేర్వాలంటే మనుషులకు వాటి పట్ల మక్కువ అవసరం. కళలు ఆ మక్కువని నిర్మిస్తాయి.

తెలుగు పిల్లలకు సంతోషాన్ని ఇచ్చేందుకుగాను మానవీయ స్పర్శ ఉన్న కథల్ని, ఆటపాటల్ని, విద్యా, విజ్ఞాన, వినోదాల్నీ పిల్లల స్వీయ దృక్పథంలో, బేషరతుగా అందించే ఉద్దేశంతో "కొత్తపల్లి" మీ ముందు నిల్చింది. తెలుగునాట పిల్లల సృజనను, వారి పఠనాసక్తిని ప్రోత్సహిస్తూ, వ్యాపారాపేక్ష లేకుండా పిల్లల కోసమే నిలిచే మరిన్ని కొత్త పల్లెలు తయారయ్యేందుకు సాయపడటం మా అందరి అభిమతం.

కొత్తపల్లి పత్రిక ను ఎవరైనా స్వేచ్ఛగా ముద్రించుకోవచ్చు, పంచుకోవచ్చు, అచ్చైన కథల్ని మార్చి రాసుకోవచ్చు: కేవలం వాటి మూల కృతిని సదరు రచయితలకూ, "కొత్తపల్లి బృందం (http://kottapalli.in)" వారికీ, ఆపాదిస్తే సరి.



కొత్తపల్లి

తెలుగు పిల్లల ఈ (e) మాస పత్రిక


సంచిక: 11 ఫిబ్రవరి 2010 సంపుటి: 2

(http://kottapalli.inలోని e - సంచికకు పుస్తకరూపం)

ఈ సంచికలో. . . .

ముఖచిత్రం: హేమంతం

చిత్రకారుడు: వీరాంజనేయులు



దొరలు దోచలేరు, దొంగలెత్తుకపోరు

భ్రాతృ జనము వచ్చి పంచుకోరు

విశ్వ వర్ధనంబు విద్యాధనమ్మురా

లలిత సుగుణజాల! తెలుగు బాల!

"విజ్ఞానం అందరిదీ, అందరికీ" అన్న దృక్పథంతో

కొత్తపల్లి బృందం

సారథ్యం: సుబ్బరాజు

ప్రధాన సంపాదకులు: నారాయణ

సంపాదక వర్గం: మోహనయ్య, జయచంద్ర, మురళి.

సాంకేతిక బృందం: ఆనంద్, లక్ష్మి, లీల.

చిత్రాలు: వీరాంజనేయులు, అడవిరాముడు, ప్రసాద్, యాదగిరి, సిసింద్రి.

రూపకల్పన: సుచరిత, మంజునాథ్.

ఆర్థిక వ్యవహారాలు: అలివేలమ్మ

సహకారం: ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా. టింబక్టుబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా. విజ్ఞాన స్కూల్, గుడిపాల, చిత్తూరు జిల్లా.

సంవత్సర చందా: 180/రూ.

చందాను పి.అలివేలమ్మ పేరిట మనీఆర్డర్, డి.డి., చెక్కు రూపంలో కట్టవచ్చును. డి.డి., చెక్కులకు బ్యాంకు చార్జీలు (25 రూ) కలపాలని మనవి.

చందాలకై చిరునామా: పి. అలివేలమ్మ, కొత్తపల్లి బృందం, C/o ప్రకృతిబడి, చెన్నేకొత్తపల్లి, అనంతపురంజిల్లా, 515101.

బ్యాంకు ద్వారా చందా కట్టడానికి వివరాలు:

సి.ఎచ్. రాము, A/c No: 62079470871,

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, శాంతినగర్ బ్రాంచి, హైదరాబాద్. డబ్బు కట్టిన వివరాలను ఇమెయిలు/ఫోను/ఉత్తరం ద్వారా కొత్తపల్లికి తెలియపరచగలరు.

మా చిరునామా:

కొత్తపల్లి ప్రచురణలు, ఇంటి నెం: 2-312, న్యామద్దల రోడ్డు, చెన్నేకొత్తపల్లి, అనంతపురం జిల్లా, 515101.

ఇమెయిలు: team@kottapalli.in

ఫోను: 08559 240222

కృతజ్ఞతలు

www.timbaktu.org

www.ubuntu.org

Infogami www.infogami.org

www.python.org

www.openoffice.org

www.unicode.org

www.baraha.com

www.audacity.org

www.gimp.org

www.scim.org

www.creativecommons.org